## పూర్వఫలుగుణి నక్షత్రము గుణగణాలు (పుబ్బ)

పూర్వఫల్గుణీ నక్షత్రం అధిపతి శుక్రుడు వీరికి బాల్యం కొంత వరకు సుఖమయ జీవితం గడుస్తుంది. ఆటంకం లేకుండా విద్యాభ్యాసం కొనసాగుతుంది. రాశ్యాధిపతి సూర్యుడు, నక్షత్రధిపతి శుక్రుడు, మానవగణం కారణంగా లౌక్యం , అధికారం కలగలసి ప్రవర్తిస్తారు. సౌమ్యత కలిగి ఉన్నా ఇతరులకు మనసులో అయినా తల వంచరు. సమయానుకూలంగా ప్రవర్తించే కారణంగా అధికారులుగా రాణిస్తారు. ఉద్యోగ వ్యాపారాలలో ఇతరులకు తల వంచలేరు కనుక పై అధికారులతో సహకరించి ముందుకు పోలేరు. సౌమ్యులే అయినా గంభీరంగా ఉంటారు. ఇతరుల అభిప్రాయాలను ఖాతరు చేయరు. ఎవరు ఎమనుకున్నా లక్ష్య పెట్టరు. సమాజానికి వ్యతిరేకులు కాదు కాని సమాజ స్పృహ ఉండదు. దానధర్మాలు, అన్నదాన సత్రములు, విద్యాదానం చేస్తారు. సివిలు కేసులను ఎదుర్కొంటారు.స్వయంకృతాపరాధం వలన తాను శ్రమించి సాదించిన దానిని పైరి వర్గానికి ధారపోస్తారు. స్నేహితుల ఉచ్చు నుండి కొందరు జీవితకాలం వరకు బయట పడలేరు. బయట కనిపించే జీవితం కాక రహస్య జీవితం వేరుగా ఉంటుంది. సన్నిహితులు, కుటుంబ సభ్యులు కూడా వీరి లోపాలాను ఎదురుగా చెప్ప లేరు. ఆర్ధిక పురోగతి బాగుంటుంది. అన్య భాషలు సైతం అనర్గళంగా మాట్లాడగలరు. తమ జీవన శైలికి భిన్నంగా సంతానాన్ని వేరు రంగాలలొ ప్రోత్సహిస్తారు. సమాజంలో చురుకైన పాత్ర పోషిస్తారు. దేశ విదేశాలలో పేరు తెచ్చుకుంటారు. విదేశాలలో మంచి పరిచయాలు ఉంటాయి. వీరి జీవితం స్నేహానికి అంకితం. వీరవిద్యలలో రాణిస్తారు.

| నక్షత్రములు | 1వ పాదం | 2వ పాదం | 3వ పాదం | 4వ పాదం |
|---|---|---|---|---|
| పూర్వఫల్గుణి | మంచిది | మంచిది | మంచిది | తల్లికి |

[11] **పుబ్బ [పుర్వపాల్గుని]** – త్యాగ గుణము గలవాడును ,దృడమైన వాడును ,కాముకుడు, లోభి ,ఉదారస్వభావము,కవి ,మంచి హృదయము గలవాడును ,విదేయుడును ,సుకము కోరువాడును ,విలాసము ,సత్యము ,తనకోరికలు సాదించు వాడగును